''సుందరి ఈరోజు రాలేదా?'' ఆతృతగా అడిగాడు పాపారావు.

''ఎవరు? ఆ బ్లాక్ బ్యూటీయేనా?'' పాపారావును లోతుగా చూస్తూ కామేశం అన్నాడు.

''అంటే?'' నిజంగానే అర్థం కాలేదు పాపారావుకి.


''ఓర్నీ, ఈమాత్రం తెలీదా? కలర్‌ననుసరించి బ్యూటీనెస్‌ని కొలిచినట్టే, బ్యాక్‌ననుసరించి, ఫ్రంట్‌ననుసరించి, టాప్‌ననుసరించి...''

''ఆపాపు...'' ఇంకేమేమంటాడోనని భయపడిపోయాడు పాపారావు.

''ఆ! ఏంటీ, ఈవన్నేదో ట్రాక్ మారినట్టు కనిపిస్తోంది. సుందరికిగాని లైనేస్తున్నావా?'' కనుబొమలెగరేశాడు కామేశం.

పాపారావు ఏ భావం కనబడనీయకుండా, వినబడనీయకుండా జాగ్రత్తపడ్డా 'మౌనం-అంగీకారం' ఈక్వేషన్‌లో పెలువల్ని ప్రతి ధ్వనింపచేశాడు కామేశం.

''మాడు గురూ! మంచి కోరి చెబుతున్నాను. దాని గురించి ఆల్టే ఆలోచించి



మనసు పాడుచేసుకోకు. అది ఉత్త న్యూస్ పేపర్ టైపు'' జేబులోంచి సిగరెట్ తీసి వెలిగించుకున్నాడు.

''న్యూస్ పేపరా? అంటే బాగా వాగుతుందా? ఏదీ దాచుకోదనా?'' సుందరి స్వభావాన్నెరిగిన పాపారావు కామేశం ఉపమానాన్ని ఉపమేయానికి జోడించుకోలేక తికమకపడ్డాడు.

ఫస్ట్ పఫ్ గట్టిగా లా... పాపారావు మాటలకి తట్టుకోలేనట్టు నవ్వి, గొంతులో సమన్వయం లోపించగా నవ్వలేక-దగ్గలేక ఉక్కిరిబిక్కిరయ్యాడు కామేశం.

**A అడల్ట్ ఓన్లీ కథ!**

''ఓర్నీ, ఉత్త పాతకాలపు మనిషిలాగున్నావే. న్యూస్ పేపరంటే అదిగాదయ్యా, పుస్తకం లాంటిది కాదు!'' అన్నాడు సంభాళించుకుంటూ.

'వీడికేమైనా పిచ్చా? వీడు మాట్లాడుతున్నదేంటో వీడికే ఎక్కేట్టు లేదు. కొంపదీసి పొద్దున్నే మందేసిగాని...' విస్మయించాడు పాపారావు.

''అర్థం కాలేదు కదూ!'' పాపారావు మనసును చదివేసినట్టు అన్నాడు కామేశం. ఈసారేదో రహస్యం చెబుతున్నట్టు గొంతు తగ్గించి మరీ చెప్పాడు- ''పుస్తకం అంటే ఫ్యామిలీ లైబ్రరీ. ఎప్పుడూ భద్రంగా దాచుకునేది. పేపరంటే జస్ట్ ఒక్కసారి చూసి పారేసేది'' బిగ్గరగా నవ్వాడు.

'ఛ! వీడి తెల్లడ్రెస్ వెనక ఇంత మకిలమైన ఆలోచనలు, నెరిసిన జుట్టు కింద ఏమాత్రం వికసించని బుద్ధి' బయటికి అనలేకపోయినా మొహంలో వికారం దాచుకోలేకపోయాడు పాపారావు.

# సుందరి

## దోరవేటి

''ఇప్పటికీ పాపారావ్! నువ్వింకా పసివాడివే నయ్యా! అదేమో పెద్దపో...యిన రకం. పైగా నీకంటే ఆర్నెల్లు మాత్రమే చిన్నది. అంటే దాదాపు నీ ఈడుదే. ఇప్పటికే చాలామంది సాలెగూడులాంటి దాని మాయాజాలంలో కొట్టుకుని బయటపడ్డారు. కావాలంటే నిన్నమొన్న ట్రాన్స్‌ఫరై వెళ్ళిన దాని విక్టిమ్ జోసెఫ్‌నడుగు'' తన మాటల్లోని యదార్థానికి రుజువును చూపే ప్రయత్నంలో ఓ రాయి విసిరాడు.

''ఇంతకూ సుందరి...''

''అరె ఏంటయ్యా స ందరి తప్పు ఇంకో టాపిక్ లేదా?'' పాపారావును తక్కున అడ్డుకుని గయ్ న్నాడు కామేశం. ''అస్తమా ం అదేనా? అసలు ఆఫీసులో మా ప లు చేసుకోనిచ్చేలా లేవే?''

అంతసేపూ కిచకిచలా పిన కోతి అప్పటికప్పుడు ఒం(డపెట్టే గాడిదలా మా నట్టు అనిపించసాగాడు కామేశం పాపారావుకి. పక్క కు తిరిగి చూస్తేగానీ అర్థం కాలేదు, ఆ మార్పు కారణం...

ఎప్పుడొచ్చిందో సుం రి, గుమ్మంలో నుంచొని గుర్రున చూస్తో ంది.

ఏదో తప్పు చేస్తూ దొ కిపోయినవా డిలా అక్కడ్నుంచి లేచి వె తన సీట్లో సర్దుకున్నాడు పాపారావు.

ప్రపంచంలోని సీరియ నెస్సంతా తన మొహంలోకి తెచ్చిపెట్టుకు , ఫైల్లో మొహం దాచేసుకున్నాడు కామేశం.

★ ★ ★

''నిజమే! పవిత్రత, ని ాయితీ అనే విషయాలు శరీరంతో సంబంధం లేని , నేను వాటి గురించి అంతగా పట్టించుకోననీ చెప్పాను. నర్థం నేను చెడుపోయినదా న్నని కాదుగదా!'' పాపారా మొహంలో భావాల్ని చదివే ప్రయత్నం చేస్తూ అ ది సుందరి.

పార్కులో ఓ మూల, ంతగా డిస్టర్బెన్స్ లేని చోట కూర్చున్నారిద్దరూ.

''పెళ్లి వ్యాపారానికవస ుయ్యే లావాదేవీలు నా దగ్గర చెల్లవని చెప్పాను. కర్మ దానర్థం పెళ్లిని వ్యతిరేకి స్తున్నానని కాదు కదా!''

''అదీ...'' కసిగా గడ్డిప కను పీకాడు. మట్టి బెడ్డతో సహా వచ్చేసింది.

''చూడండి! నాకంటె క్కువ హోదాలో ఉన్నా, బాగా చదువుకున్నా , అంతకు మించి సంస్కారవంతులని, పైగా నన్నర్థం చేసుకున్నారని భావించానే ప్ప మీరూ ా గురించి చీప్గా...''

''న్నో...!'' హిపోక్రసీ డలు కూలిపోవడాన్ని తట్టుకోలే యాడు పాపారావు. ''ఇప్పుడేమైందనీ?'' ఆలోచించుకోవడానికి అవకాశం కోసం ప్రతి ఒక్కరూ చేసే ప్రయత్నమే (ప్రశ్నించడం) తడూ చేశాడు.

''ఏమీ కాకూడదనే ఇద తా!'' మరింత దృఢంగా అంది సుందరి. '' ా గురించి మీకేవిధమైన సందేహాలున్నా నన్నడగ డి. నిర్మొహమాటంగా నేనే చెబుతాను. అన రంగా వాళ్లనీ వీళ్లనీ అడగటం వల్ల లాభం ంటే నష్టమే ఎక్కువ''

''ఉద్యోగం చేసే ఆడదా గురించి ఈ సమాజం ఎంత చీప్గానైనా లోచిస్తుంది. ఆమాత్రం గ్రహించలేరా?''

ఈ సీనంతా ముందు ఊ ించలేదు పాపారావు. ప్రత్యర్థి బౌలర్స్ ్రసెటన్ని

# కరీనా సెల్ఫ్ డబ్బా!

**ఇండస్ట్రీలో ప్రథమ స్థానంలో ఇప్పుడు కరీనా పేరే వినిపిస్తోంది. అందుకేనేమో రెచ్చిపోయి మరీ స్టేట్మెంట్స్ యిస్తోంది. చూడండి...**

★ నాకెవరూ పోటీ కాదు.

★ ఎవర్నెలా బుట్టలో వేసి ఛాన్స్ కొట్టేయాలో నాకు తెలుసు.

★ అందం ఒక్కటే సరిపోదు, కన్నింగ్ నేచర్ వుండాలి.

★ నా అందానికి నేనే ఈర్ష్య పడుతున్నాను.

అబ్బో! చాలా తెలివితేటలున్నాయే ఈమె దగ్గర.

-ప్రియ



రాత్రంతా స్టడీ చేసి పొద్దున్న బ్యాటింగ్కి దిగాగానే కొత్త బౌలర్నెదుర్కొ ట్టుంది అతని పరిస్థితి. ఎంతో సౌమ్యంగా, సహనంగా మందారంలా కనిపించే ఆమె, ఇలా అగ్నిపూ మారుతుందనుకోలేదు.

''అడగండి!'' పాపారావు మౌనాన్ని సహించలేక రెట్టించింది.

''నాకు కొంత టైం కావాలి'' చనల్లోంచి తేరుకోలేదతడు.

''ఓకే. టేక్ యువర్ ఓన్ టైమ్ బట్ వన్ థింగ్, అంత వరకూ మధ్య ప్రేమ-పెళ్లి ప్రస్తావన తేవ అంటిల్దెన్ జస్ట్ ఫుయార్ కొలీగ్ దట్సాల్!''

సమాధానం కోసం ఎదురు చూ కుండా వెళ్తున్న సుందరిని చూస్తుంటే అంత అయోమయంలో కూడా కామేశం అన్న 'బ్యాక్ బ్యూటీ' గుర్తొచ్చింది పాపారావుకి.

'ఎంతెంత మాటలంది?' వర్తమానంలో జీవిం లేక భూతకాలంలోని చేతగానితనాన్ని నిందించుకునే సగటు మనిషి ఆలోచనలు పాపారావుని చుట్టేశా

'అసలెందుకు దీనికింత టెక్కు? నిజంగా బ్యాక్ బ్యూటీయే. ముందు నుంచి పడగొట్టేంత అందమేం కాదు. నా పిచ్చిగానీ అంత అందమే ఉంటే ఇంత ముదిరిపోయే దాకా ఉంటుందా? హు! పెళ్లి కాకుండానే నా మీద ఇంత అధికారం చెలాయిస్తోంది. పెళ్లయితే నన్ను బతకనిస్తుందా? కామేశం చెప్పిన మాటల్లో అబద్ధం లే కాకపోవచ్చు. ఏదో మగదిక్కులేని కొంప. అందమూ, అణకువా ఉన్నాయి. సంపాదనకి లోటులేదు. తననీ బాగానే అర్థం చేసుకుంది, సరే సర్దుకుపోదామను న్నాడు. కానీ ఎంత పొగరు... ఇంత కింత చేసి చూపించాలి!' గట్టిగా నిర్ణయించుకున్నాడు పాపారావు.

★ ★ ★

''ఈశ్వరీ! నీకు మీవాళ్లు తప్పుడు పేరు పెట్టారోయ్!'' డ్రెస్సింగ్ టేబుల్ ముందు నుంచుని ముస్తాబవుతున్న భార్యని వెనక నుంచి గట్టిగా వాటేసుకుంటూ బుగ్గను తన గెడ్డంతో రుద్దాడు పాపారావు.

''అబ్బ! వదులు! ఏంటింత మోటుగా!'' వాంతి చేసుకుంటున్నట్టు మొహంపెట్టి, అత చేతుల్ని విసిరి కొట్టింది ఈశ్వరి.

పాపారావు సున్నితమైన మ సుకు తగిలిందది. మౌనం

వహించాడు అంటే అలిగా ు. అదేమీ పట్టించుకోలేదు ఈశ్వరి.

''ఏంటీ, పెళ్ళయిన ఏ రమైనా తిరక్కుండానే మా వాళ్ళని సాధించేస్తున్నా ?? ఎందుకు? ఇప్పుడు నా పేరుకేమొచ్చిందనీ?'' నుబొమలు ముడేసి కరుకుగా అంది.

'నీ పేరు ఈశ్వరి అని ్క, ఊర్వశి అనుంటే నీ అందానికి సరిగ్గా అతికినట్ట సరిపోయేది!' ఎంతో సేపటినుంచి రిహార్సల్స్ చే సుకున్న డైలాగ్ గొంతులోనే వుండిపోయింది.

''ఏంటీ అలకా? ఇద గో, ఇప్పుడే చెబుతున్నా. ఈ వేషాలన్నీ నా దగ్గర కాదు. నమ్మాగానీ, నా వాళ్ళనిగానీ ల్లెత్తుమాట అంటానికి వీల్లేదు. నీకంటే అందగాళ్ళు, మంచి హోదా వెలగబెట్టు వాళ్లకెంద రికో నేన్నొచ్చాను. ఫ్! కట ం దగ్గర కక్కు ర్తిపడి మా నాన్న ఈ దిక మాలిన సంబంధం ముడిపెట్టాడు ''

హతాశుడైపోయాడు పాపారావు.

'ఇంత అహంకారమున్న ఈశ్వరిని సుందరిగారి వద్దకి తీసుకెళ్తే... అక్కడ ఈ పరువూ మర్యాదా ఏ ంపోతాయి?

'ఈమెకి చెప్పకుండా త కంటే (నిజంగానే) అందమైన అమ్మాయిని పెళ్లి చేసుకున్నాను. ఇది ఆమె ంచి మనసును గాయపరచడమే. ఇది చాలద న్నట్టు, మొహమ్మీద కొ్ట నట్టు ఈమెను తీసుకెళ్లి మరీ చూపించాలా? వద్దు. ఈశ్వరి ఆలోచనా రళి తెలిసింతర్వాత కూడా తన ప్రయత్నం విర మించుకోకుంటే, అంతక మించిన బుద్ధి తక్కువ పని మరొకటి వుండదు.

''ఫ!'' చివరిమాట మా ం పైకే అనేశాడు.

''ఏంటీ? 'ఫా'గుణిం ాలు మొదలెట్టావ్? ఎక్కడికో వెళ్దాం తయారుక మ్మన్నావ్ కదా! ప్రోగ్రామ్ న్సిలా?'' కనుబొమలెగరేసింది ఈశ్వరి.

''ఎస్! కాన్సిల్!'' కసి వత్తి పలుకుతూ అక్కడ్నించి కదిలాడు పాపారావు.


''ఆగు!'' ఈశ్వరి గ ంతులోని 'చెక్' పాపారావుని కదలనీయలేదు.

''ఏంటీ? అంతా నీ ఇష్టమేనా? నాక్కిష్టం లేకపోయినా, రెడీ కమ్మన్నావు గదా అని గంటసేపటి ను చీ అదే పనిలో ఉన్నాను. ఇప్పుడదంతా వేస్టేనా? అదేం కుదరదు. ఇలాంట తుగ్లక్ ఆలోచనలంటే నాకు పరమ అసహ్యం'' కటువుగా అంది ఈశ్వరి. ''ఏం ఇప్పుడేమైందనీ? నన్ను కౌగిలించుకో కుండా అడ్డుకున్నానా? 'కుంటే, నీకంటే అందంగా ఉన్న నన్ను అందరూ అబ్బా చూస్తారనా?''

''షటప్!'' గట్టిగా అ ాడు.

''నేనంతకంటే గట్టిగా అరవగ లను.'' తర్జని చూపిస్తూ అంది, ''ఒక్కటి గుర్తుంచుకో. ు నీ బాని సను కాను, భార్యను! నీ ంత అధికా రముందో, నాకూ అంతే కుంటుంది. మాట్లాడకుండా బయలు దేరు''

ఆ స్వరంలోని శాసన ికి భయప డ్డాడో, పరువు కాపాడుక ే ప్రయ త్నంలో పడ్డాడోకానీ, మౌ నంగా సుందరి వాళ్లింటికి బయ ుదేరాడు ఈశ్వరితో.



## వేణు క్రేజ్

'స్వయంవరం' సినిమా నుంచి ఇప్పటి వరకూ ఓ ఇమేజ్‌ని సృష్టించుకున్న హీరో వేణు. 'హనుమాన్ జంక్షన్‌'లో అతనికెంత పేరొచ్చిందో తెలుసు మనకి. అందుకే సూపర్‌గుడ్ ఫిలింస్ చిత్రానికి వెంటనే బుక్కయ్యాడు వేణు. అంతేకాదు, రామ్‌ప్రసాద్ దర్శకత్వంలో ఒకటి, మాగంటి బాబు నిర్మించే ఓ చిత్రంలోనూ నటిస్తున్నాడు. మరి వేణు కున్న క్రేజేమిటో తెలిసిందా!

-ప్రియ

★ ★ ★

ఎప్పటిలాగే పాపారావు ఊహల్ని నిజం చేయలేదు, సుందరి ఇంట్లోని సీన్. తన అందమైన భార్యను చూసి సుందరి షాకవుతుందని, ఆమె మొహం మాడిపోయి కనీసం తమని సరిగ్గా రిసీవ్ చేసుకోదని, ఈశ్వరి కూడా ఆ వాతావరణం తట్టుకోలేక నానా రభసా చేస్తుందనుకున్నాడు. కానీ-

సుందరి చాలా క్యాజువల్‌గా, అంతకుమించి ఆనందంగా తమని రిసీవ్ చేసుకుంది. పైగా సుందరీ, ఈశ్వరీ చాలా కాలంగా పరిచయమున్న వాళ్లలా మాట్లాడుకున్నారు.

''మీరు మరోలా అనుకోకూడదు. ముందుగానే మీ పెళ్లి గురించి తెలిస్తే మంచి గిఫ్ట్ ప్రెజెంట్ చేసేదాన్ని. ప్రస్తుతం ఇదే ఉంది. నా బర్త్ డే కోసం తీసుకున్న శారీ! నా టేస్ట్ మీకు నచ్చకపోవచ్చు. ప్లీజ్ ఆక్సెప్టిట్!'' అంటూ బలవంతంగా ఈశ్వరి చేతుల్లో ఓ శారీ పాకెట్ ఉంచింది.

అప్పుడు గుర్తొచ్చింది పాపారావుకి మరో రెండు రోజుల్లో ఆమె బర్త్‌డే అనే సంగతి. ఈశ్వరి ఆ కవర్‌ని మొహమాటపడుతూనే తీసుకుని- ''థాంక్స్'' చెప్పింది.

బయలుదేరే ముందు ఏదో గుర్తొచ్చినట్టు తక్కున ఆగిపోయాడు పాపారావు. ''మేడమ్! మీ అమ్మగారిని కలిసి, ఆమె ఆశీర్వాదాలు తీసుకు...'' కూడబలుక్కున్నట్టన్నాడు.

''తను రెస్టు తీసుకుంటోందండీ! ఇంకోసారి వచ్చినప్పుడు...''

''మరేం పర్వాలేదులే నాయనా!'' సుందరి మాటల్ని అడ్డుకుంటూ, డోర్ కర్టెన్‌ని తొలగించుకుంటూ ఓ పెద్దావిడ ముందుకొచ్చింది. కళతప్పిన ఆమె మొహం మీద వికారంగా తెల్లటి మచ్చలున్నాయి.

సుందరి వారిస్తున్నా వినకుండా ఆమె మాట్లాడుతోంది. విస్ఫోటనం చెందిన బాధాశిఖరం నుంచి స్రవిస్తున్న లావాలా ఆమె మాటలు సాంద్రంగా, ఆర్ద్రంగా, అగ్నికణాల్ని తలపించేవిగా ఉన్నాయి.

''నా ఆశీర్వాదాలెవరికీ అవసరం లేదు బాబూ! కానీ మీలాంటి దంపతుల ఆశీస్సులు నా బిడ్డకి అవసరం! ఏ జన్మలో చేసుకున్న పాపమో, నన్ను పాములా పీడిస్తూ, నా బిడ్డను శాపగ్రస్తురాలిని చేసింది. ఈ వ్యాధి బారిన పడిన నన్నందర్నూ అసహ్యించుకున్నారు. కట్టుకున్న వాడు, కన్నకొడుకూ నామానానికి నన్ను వదిలేస్తే, నా చిట్టితల్లే నాకు తల్లిలా పెద్దదిక్కై నన్ను పసిపిల్లలా చూసుకుంటోంది. నా కారణంగా జీవితంలో అది ఏ సుఖానికీ నోచుకోకుండాపోతోంది. పెద్ద మనసున్న మహనీయులెవరైనా నా తల్లికి సౌభాగ్యం ప్రసాదించాలని, దాన్ని ఆశీర్వదించండి బాబూ!'' రెండు చేతులూ జోడించింది యాభై ఏళ్ల ఆ మాతృమూర్తి.

మార్చి మార్చి ఆ తల్లుల్ని చూస్తూండిపోయారు పాపారావు దంపతులు. ☆

